ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారం, జూన్ 13, 2013

13 వ శా. స. XII – II సమావేశం, వాల్యూం -- III నంబరు -- 4

శక సంవత్సరం – 1935, జ్యేష్ఠం – 23

## THURSDAY, THE 13th JUNE, 2013

**13 L.A. XII - II SESSION, VOL— III No. - 4**

**23 - Jyeshtha, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీ ఆర్.వి. సుజయ కృష్ణ రంగారావు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సూరజ్ బహదూర్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీ ఎస్. రామ నరసింహం<br>శ్రీమతి టి. సత్యవేద కుమారి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి పి. శివదీక్ష |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ బి.ప్రభాకర్ రావు |

-------------

**ఆంధ్రప్రదేశ్  శాసన సభ  చర్చలు**

**అధికార  నివేదిక**

**( 13వ శాసన సభ )**

**(12వ  సమావేశపు రెండవ సమావేశము :  నాల్గవ రోజు)**

**గురువారం, జూన్ 13, 2013**

**సభ ఉ. గం.9.00 లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి
2. సభా కార్యక్రమము
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)
4. సభా కార్యక్రమము
5. ప్రభుత్వ బిల్లు
2013, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు
(ప్రతిపాదించబడినది)
6. సభా కార్యక్రమము (కొనసాగింపు)

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం, జూన్ 13, 2013

***

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

***

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానాలను అనుమతించుట గురించి

* * *

**మిస్టర్ స్పీకర్ ః ఈ నాటి వాయిదా తీర్మానాలు ః**

(1.) రాష్ట్రంలో పెరుగుతున్న కూరగాయలు మరియు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ గురించి శ్రీమతి డి. అనసూయ గారు మరియు ఇతరులు, శ్రీ బాలినేని శ్రీనివాసులు రెడ్డి గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడ మైనది.

(2.) తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకై శాసనసభలో తీర్మానం చేయుట గురించి శ్రీ ఈటెల రాజేందర్ గారు మరియు ఇతరులు, శ్రీ ఎండ్ల లక్ష్మీనారాయణ గారు, డా.నాగం జనార్ధన్‌రెడ్డి గారు మరియు శ్రీ ఎస్.వేణుగోపాలాచారి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడ మైనది.

(3.) నల్గొండ జిల్లాలో జరిగిన మైనారిటీ బాలిక హత్య గురించి శ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడ మైనది.

(4.) 14వ తేదీన జె.ఏ.సీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి అనుమతి గురించి శ్రీ గుండా మల్లేష్ గారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడ మైనది.

(5.) రాష్ట్రంలో రజక వృత్తి దారుల సమస్యల గురించి శ్రీ జూలకంటి రంగారెడ్డి గారు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడ మైనది.

ఈ నాటి వాయిదా తీర్మానాలన్నీ కూడా తిరస్కరించడ మైనది. ప్రశ్నోత్తరాల సమయంలోకి వెళ్లదాం. ప్రశ్న నెం. 6029 .

శ్రీ ఈటెల రాజేందర్ (హుజూరాబాద్)ః స్పీకర్ సార్, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చర్చ చేపట్టండి.

(తెలంగాణా రాష్ట్రసమితి పార్టీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లారు. " తెలంగాణా మంత్రులారా, ఉద్యమకారుల నిర్బంధాన్ని ప్రశ్నించండి" "తెలంగాణా అమరవీరుల ఆశయం కొనసాగిద్దాం" "అణచివేత, సాచివేత, దాటివేత, ఇవేనా మీ మూడు రంగుల పార్టీ విధానం" " తెలంగాణా రాష్ట్రం ఏర్పాటుకు వెంటనే

పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి."  "తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది" "ఇస్తుంది తెస్తుంది మేమే అనే కాంగ్రెస్ ఎంఎల్ఏలు తెలంగాణాపై నోరు విప్పాలి" "తెలంగాణ ఏర్పాటుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలి" అన్న ప్లకార్డులు చేతపట్టుకొని స్పీకర్ పొడియం వద్దకు వెళ్లారు. చలో అసెంబ్లీకి పర్మిషన్ ఇవ్వాలి. "We demand for Telangana"  "జై తెలంగాణ, జై జై తెలంగాణ"  అంటూ నినాదాలు చేసారు.)

(భారతీయ జనతా పార్టీ సభ్యులు "తెలంగాణా ఏర్పాటుకై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని కోరుతూ రాష్ట్ర శాసన సభలో తీర్మానం పెట్టాలి" అని వ్రాసిఉన్న కమలం గుర్తులు కలిగిన ప్లకార్డును చేతపట్టుకొని పోడియం వద్దకు వచ్చారు.)

మిస్టర్ స్పీకర్ :  మీరందరూ సహకరిస్తే మనం సభ నడుపుకోగలుగుతాం. దయచేసి కూర్చోండి. Please sit down.  ఈ రోజు అన్నా సహకరించండి.

(వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' చుక్కల్లో ధరలు దిక్కుతోచని ప్రభుత్వం "  " ధరలు అదుపు చేయలేని ప్రభుత్వానికి సిగ్గులేదా"  "కొందామంటే కొరవి, తిందామంటే అడవి"  అన్న ప్లకార్డులు చేతపట్టుకొని తమ స్థానాల్లోనుండి లేచి నిలబడ్డారు.)

(పోడియం వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి, బిజేపి పార్టీ సభ్యులచే "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటు నినాదాలు చేయసాగారు.)

సభ్యులందరికి కూడా అదే ఆవేదన ఉంది, సభాపతిగా నాకు కూడా పూర్తి స్థాయిలో అదే అవేదన ఉంది. సభ జరుపుకోవలసిన అవసరం, బాధ్యత మనందరిపైన ఉన్నది. దయచేసి ఈ రోజు అయినా  మీరు సహకరించండి.

(తెలుగుదేశం పార్టీ శాసనసభా పక్షం వైపునుండి సభ సజావుగా నడిపించండి సార్, అని వినవచ్చింది.)

ఎస్, నడిపించాలి, ప్రభుత్వానికి కూడా  నడిపించాలని ఖచ్చితంగా  ఉండాలి.

(అంతరాయం)

I request the Floor Leaders to please ask their Members to come back.

శ్రీ ఈటెల రాజేందర్ :  స్పీకర్ సార్ మైకు ఇవ్వండి.

(పోడియం వద్ద ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులచే "అక్రమ అరెస్ట్‌లు ఆపాలి"  ''జై తెలంగాణ జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేసారు.)

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ సభ్యులు "నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి." సభను వాయిదాలు మీద వాయిదాలు వేయవద్దు, "డీజిల్ పై వ్యాట్ తిగ్గించాలి." "చట్ట సభల్లో హక్కులేదు, ప్రభుత్వానికి బుద్ధి లేదు." అని వ్రాసి ఉన్న ప్లకార్డులను చేతపట్టుకొని తమ స్థానాల నుంచి లేచి, నిలబడి ''పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలి" అంటూ నినాదాలు చేశారు.)

MR.SPEAKER: This is not the way that we can run the House. You must also take the responsibility. I request all of you to co-operate.

(పోడియం వద్ద ఉన్న తెలంగాణా, బిజేపి సభ్యులచే ''జై తెలంగాణజై జై తెలంగాణ" అంటు నినాదాలు చేయసాగారు. )

సభను ఈ విధంగా మనం జరుపుకోలేమండీ,

جناب سید احمد پاشاہ قادری (Sri Syed Ahmed Pasha Quadri): صاحب! نلگنڈہ میں ایک معصوم مسلم لڑکی کا قتل کر دیا گیا، لیکن خاطیوں کے خلاف کوئی کاروائی نہیں کی گئی۔ ہم کو بھی بات کرنے کا موقع دیجئے۔ ہمیں بھی کچھ کہنا ہے۔

جناب اسپیکر (MR.SPEAKER): آپ کو بات کرنے کا موقع تو ملنا چاہئے جناب۔ ہاؤز چلے گا تو آپ کو بھی ہم ضرور موقع دیں گے۔

MR.SPEAKER: This is not the way. We cannot run the House like this. మీరు కూర్చోండి, ఈరోజు అయినా సభ సజావుగా జరుపుకోవచ్చు. మీరు లేవనెత్తిన ప్రతి అంశంపై మాట్లాడడానికి మీకు అవకాశం ఉంది. మీరు సభలో మాట్లాడవచ్చు.

(అంతరాయం)

Please go back to your seats. I once again request all the Floor Leaders to please call back your Members.

(అంతరాయం)

This is not the way. I can only appeal to you.

جناب احمد بن عبداللہ بلعلہ (Sri Ahmed Bin Abdullah Balala): صاحب! ہوم منسٹر صاحبہ کو ایک بیان دینے کے لئے بولئے۔ آپ حکم دیں تو یہ کام ضرور ہوسکتا ہے۔ یا پھر ہم کو بھی بولنے کا موقع دیجئے۔

جناب اسپیکر (MR.SPEAKER): میں ضرور آپ کو موقع دوں گا، آپ اس موقع کو استعمال کیجئے۔ اتنی ساری پارٹیوں کے لوگ ہاؤز کے ویل میں آرہے ہیں، آپ بتائیے ہاؤز کیسے چلے گا؟ ہر دن تو تحریکات التواء ہوتی ہیں، آپ لوگ بھی ہاؤز کو چلانے کی ذمہ داری لیجئے۔ Co-operate کرنے کے کوشش کیجئے۔

(INTERRUPTIONS CONTINUED)

I request all the Floor Leaders to come to my Chambers. The House is adjourned for half-an-hour.

(Then the House adjourned at 9.09 a.m.)

ఉ.11.40

(విరామానంతరం సభ ఉ.గం.11.43 ని.లకు తిరిగి సమావేశమైనది)
(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

## సభా కార్యక్రమము

("We demand for Telangana State", "ఇచ్చేది మేమే, తెచ్చేది మేమే, అనే కాంగ్రెస్ ఎంఎల్ఏలు తెలంగాణపై నోరు విప్పాలి", "విద్యార్థులు బలిదానాలు చేస్తున్నారు, ప్రభుత్వమా....... నీకు చలనం లేదా? ", "అణచివేత, సాచివేత, దాటవేత ఇవేనా మీ మూడు రంగుల విధానం" "తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పార్లమెంటులో బిల్లు వెంటనే పెట్టాలి" "తెలంగాణా అంశం క్లిష్టమైనది కాదు, కాంగ్రెస్ పార్టీయే అతి సంక్లిష్టమైనది" అని వ్రాసివున్న ప్లకార్డులను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శిస్తూ, పోడియం వద్దకు చేరి టిఆర్‌యస్ సభ్యులు శ్రీ టి. హరీశ్ రావు మరియు ఇతర టిఆర్‌యస్ సభ్యులు 'జై తెలంగాణ, జై జై తెలంగాణ' అంటూ, 'తెలంగాణాపై వెంటనే శాసన సభలో తీర్మానం ప్రవేశపెట్టాలి', 'అక్రమ అరెస్టులను నిలిపివేయాలి' అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం –1)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : దయచేసి అందరు కూర్చోండి, సభ సజావుగా జరగడానికి సహకరించండి. All the Questions are deemed to have been answered (61 (6029), 62 (5937), 63 (6413), 64 (6345), 65 (6396), 66 (6200), 67 (6190), 68 (5861), 69 (6338) & 70 (6302)). We have to get into the business of the House. Please let us get into the business of the House.

## సభా కార్యక్రమము

డా.నాగం జనార్ధన రెడ్డి : స్పీకర్ సార్ ..........

శ్రీ ఈటెల రాజేందర్ : సార్, మైకు ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ః సంక్షేమంపైన, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పైన మనం మాట్లాడుకోవాలి, దయచేసి కూర్చోండి. Rajender garu, make a request to your Members to cooperate. Please request your Members to occupy the seats.

శ్రీ ఈటెల రాజేందర్ ః బయట వింత వాతావరణం నెలకొంనింది, 72 మందిని అరెస్టు చేశారు, లాకప్‌లో ఉంచారు, పరిస్థితులు పాక్తిస్థాన్ .......

శ్రీ ఎర్రబెల్లి దయాకర రావు ః సార్, అక్రమ అరెస్టులు....

('అక్రమ అరెస్టులను నిలిపివేయాలి', 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం', 'అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి', 'ప్రభుత్వ దమన కాండ, పోలీసు దమన కాండ నశించాలి' అని టిఆర్‌యస్ సభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ ః దయచేసి సభ్యులందరు సహకరించండి. Please sit down. We have discussion on Demands on Welfare. It is a very important subject. We have to run the House. We have to get into the business of the House. We cannot waste time like this. After all, you have to cooperate with the Chair. Please go back to your seats. I request you to go back to your seats. Please go back to your seats.

శ్రీ ఈటెల రాజేందర్ ః మమ్ములను మాట్లాడనీయరా, సార్?

MR.DEPUTY SPEAKER: We have discussion on Demands on Welfare. It is a very important subject. We have to get into the business of the House. Demands on Welfare is the business of the House. We all have to discuss on that. Please cooperate. Please go back to your seats. We have to get into the business of the House.

('ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం', 'జై తెలంగాణ' అంటూ, టిఆర్‌యస్ సభ్యులు నినాదాలు కొనసాగించారు)

The House is adjourned for half-an-hour.

(The House then adjourned for half-an-hour at 11.48 a.m.)

మ.12.40

(విరామానంతరం సభ తిరిగి మ. 12.43 ని.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలోఉన్నారు)

***

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'జై తెలంగాణ – జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు రాసాగారు)

## ప్రభుత్వ బిల్లు

### 2013, ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, ఆజీవికలు, ఉద్యోగములపై పన్ను (సవరణ) బిల్లు

**(ప్రతిపాదించబడినది)**

SRI ANAM RAMANARAYANA REDDY: Minister for Finance (On behalf of Chief Minister) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2013.

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employments (Amendment) Bill, 2013.

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యులు 'We demand for Telangana' 'పార్లమెంట్‌లో తెలంగాణా బిల్లును వెంటనే – ప్రవేశపెట్టాలి', ఇచ్చేది మేమే – తెచ్చేది మేమే అన్న

కాంగ్రెస్ ఎంఎల్ఏలు – నోరు విప్పాలి', 'రాష్ట్ర శాసనసభలో తెలంగాణ తీర్మానం – చేయాలి' 'విద్యార్థులు, యువకులు బలిదానాలు చేస్తున్నారు' అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ 'అసెంబ్లీలో తెలంగాణ తీర్మానాన్ని వెంటనే – ప్రవేశపెట్టాలి', 'జై తెలంగాణ', 'జై జై తెలంగాణ' అంటూ నినాదాలు చేయసాగారు)

I request the Members to please go back to your seats. సుదీర్ఘంగా సంబంధిత విషయంపై రెండు గంటలు చర్చించుకున్నాం. వివిధ పక్షాల నాయకులను, సభ్యులను సభ సజావుగా జరిగేందుకు సహకరించమని కోరడం జరిగింది. దయచేసి సభ్యులు సభా సమయాన్ని సద్వినియోగపరచుకోవాలి.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యుల నినాదాల కొనసాగింపు)

I request the Members to please go back to your seats. దయచేసి సహకరించండి. మీ స్థానాలకు మీరు వెళ్లండి. సభ సజావుగా జరగడానికి వివిధ పార్టీ నాయకులతో చర్చలు జరిపినా ఎవరు సహకరించడం లేదు.

(పోడియం వద్దనున్న తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ సభ్యులు 'అన్యాయంగా అరెస్ట్ చేసిన వారిని వెంటనే – విడుదల చేయాలని, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – దోపిడి రాజ్యం, పోలీసు రాజ్యం, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – పోలీసు రాజ్యం, సీమాంధ్ర రాజ్యం అని నినాదాలు చేయసాగారు)

Please go back to your seats. దయచేసి సహకరించండి. Please cooperate.

(INTERRUPTIONS)

**The House is adjourned to meet again at 9.00a.m. on Friday.**

**(The House then adjourned at 12.46 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 14th , June, 2013.)**